# స్వార్ధంలేని ప్రేమ

మనిషి స్వార్ధపరుడు. 'స్వార్ధం' అంటే 'ఎదుటి వారి మేలు లేదా మంచి గురించి ఆలోచించకుండ ప్రవర్తించేవాడు. మనషి ఎదో ఒక విషయంలో స్వార్ధపూరితముగ ప్రవర్తిస్తుంటాడు. రక్షించబడి సంఘ సహవాసములో ఉంటుకూడ విశ్వాసులు కూడ స్వార్ధంతో ప్రవర్తిస్తుంటారు. ఇతరులను ప్రేమించుటలో, సహాయం చేయుటలో స్వార్ధం కనిపిస్తుంది.

కాని, తండ్రియైన దేవుని గమనిస్తే, తమ ఆలోచనలను ననుసరించి చెడుమార్గమున నడుచుకొనుచు లోబడనొల్లని ప్రజలవైపు దినమంతయు నా చేతులు చాపుచున్నాను – యెషయా 65:2. ధర్మశాస్త్రమునకు, ఆజ్ఞలకు లోబడనివారు ఇశ్రాయేలీయులు. శిక్షించిన, శ్రమలపాలు చేసినా దేవునికి లోబడలేదు. ఇలాంటి ప్రజలపట్ల స్వార్ధంలేకుండ దేవుడు ప్రేమతో దినమంత తన చేతులు చాపాడు.

యేసు ప్రభుని గమనిస్తే, ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును – మత్తయి 11:28. స్వార్ధంలేని ప్రేమతో యేసు పిలుస్తే – ఏమాత్రం లెక్కచేయకుండ సిలువకు వేసి చంపేశారు ఆనాడు ధర్మశాస్త్రం, ప్రవచనాలు ఎరిగిన ప్రజలు.

పరిశుద్ధాత్ముని గమనిస్తే, ...సత్యస్వరూపియైన ఆత్మ...మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును...-యోహాను 16:13. మిమ్ములను చక్కని మార్గములో నడిపిస్తానని చెప్పినా – తమ స్వంత ఆలోచనలను అనుసరించి లోక స్నేహం చేస్తూ పరిశుద్ధాత్ముని దుఃఖపరుస్తున్న విశ్వాసులు ఎందరో ఉన్నారు.

ఎవరిదైన ఇల్లు కూలిపోతే సహాయము చేయుట ఎందరో ముందుకు వస్తారు కాని, తమ చేతులతో ఇల్లును కూల్చివేసుకుంటే ఎవరుకూడ సహాయము చేయరు. ఎందుకంటే వారి ఇల్లును వారే కూల్చుకునేవారు బుద్ధిహీనులు. కొందరు విశ్వాసులు ఇలాగే ప్రవర్తిస్తారు. స్వంత నిర్ణయాలతో, దేవునికి లోబడక వారి చేతులతో వారి జీవితమును పాడుచేసుకుంటారు. అయినను స్వార్ధములేని దేవుడు ఏడు మారులు కాదు డెబ్బై ఏండ్ల మారులు క్షమించాలని చెప్పి, నరకానికి వెళ్ళవద్దని మానవాళి పట్ల విస్తారమైన తన స్వార్ధంలేని ప్రేమను జీవితకాలం చూపిస్తున్నాడు. ఇటువంటి దేవునికి హృదయపూర్వక ఆరాధన చెల్లించ బద్ధులమైయున్నాము.

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజేషన్ బాక్స్ లో వేయగలరు...**



# ఇద్దరు చాలు

" మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఏకీభవించిన యెడల పరలోకమందున్న నా తండ్రి వలన వారికి దొరుకునని మీతో చెప్పుచున్నాను" మత్తయి 18:19.ఇద్దరు చాలు అనగానే కుటుంబ నియంత్రణ గుర్తుకు వస్తుంది కదూ! గతంలో 'ఇద్దరు లేక ముగ్గురు' అనే నినాదం ఈనాడు 'ఇద్దరే ఇద్దరు' గా మారింది. అయితే భూమి మీదనున్న మానవాళికి రెండు వేల సంవత్సరముల పూర్వం లోక రక్షకుడైన యేసు క్రీస్తు దేవుని కార్యములు జరిగించుటకు ఇద్దరు చాలు అన్నాడు. ఆ ప్రభువు ఈనాడు మానవాళికి ఈ ఆహ్వానాన్ని, తరుణాన్ని కలుగజేసి ఈ ఇద్దరిలో నీవు నేను ఉంటే – ఆశీర్వదిస్తానని వాగ్దానమిస్తున్నాడు.

'ఇద్దరు' అను మాట సహవాసానికి, సంబంధానికి, నిబంధనకు సూచన. ఎక్కడ ఇద్దరు కూడుదురో అక్కడ దైవ సానిధ్యం, దైవ దీవెన. ఎక్కడ ఇద్దరు దేవునిచే పంపబడుతారో అక్కడ దైవకార్యం జరుగునని యేసుక్రీస్తు సెలవిస్తున్నాడు.

దేవుడు మన మధ్య తన కార్యములు జరిగించుటకు 'ఇద్దరు చాలు'. మొదటిగా భూమి మీద మన మధ్య దైవ సాన్నిధ్యము ఉండాలంటే కనీసం ఇద్దరు కావాలి. ఈ ఇద్దరు యేసు నామమున కూడాలి, ఒక స్థలములో ఉండాలి. అప్పుడు ఈ సహవాసములో దేవుడు ఉంటాడు. అందుకే యేసుక్రీస్తు 'ఇద్దరు ముగ్గురు' నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్య ఉందునని చెప్పాడు – మత్తయి 18:20. "మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోకమందున్న నీ తండ్రివలన వారికి దొరుకునని" మత్తయి 18:19 లో వాగ్దానమిచ్చాడు. ఇద్దరు అనునది మానవ సమాజంలో అతి సామాన్యమైన సంఖ్య. కాని, భూమి మీద ఇద్దరు ఏకీభవిస్తే పరలోక ద్వారములు తెరువబడును. ఇది దేవుని మాట, సజీవమైన వాగ్దానం.

యేసు ప్రభువు పరిచర్య నిమిత్తము ఇద్దరిద్దరినిగా పంపినట్లు వాక్యం చెప్పుచున్నది – లూకా 10:1. దేవుని పరిచర్యలో దేవుడు దీవించిన ఈ ఇద్దరిద్దరిని గమనించండి. మోషే – యెహోషువా, ఏలియా – ఎలీషా, పేతురు – యోహాను, పౌలు – సీలా ఇంకా ఎందరెందరో మన గృహాలు, సంఘాలు, సంస్థలు, సమాజాలు, దేశము, మన జాతి దేవుని సారూప్యములోనికి ఎదిగి దేవుని రాజ్యంగా వర్ధిల్లుటకు ఈ ఇద్దరిద్దరి పరిచర్యకై ప్రార్థించండి ప్రోత్సహించండి పాల్గొనండి. దేవుని కార్యములు ప్రారంభించుటకు 'ఇద్దరు చాలు' ఆ ఇద్దరు నీవు నేనే!

**సీయోను దర్శనం - 2016**

- ఆత్మల సంపాదన అందరి బాధ్యత
- సీయోను భవన అభివృద్ధి
- గ్రామీణ సువార్త రెండు ప్రాంతములలో
- సీయోను మధుర గీతముల ముద్రణ
- సీయోను ఉచిత వైద్య శిబిరం
- సీయోను ఆత్మీయ గ్రంథాలయము
- బైబిల్ శిక్షణ కేంద్రం ఏర్పాటు
- నూతన ఉప సంఘముల స్థాపన
- తంతి వాద్యముల శిక్షణ కేంద్రం
- 2017 సీయోను క్యాలెండర్ ముద్రణ

# EVENTS OF ZION CHURCH 2016

జనవరి 13,14,15 – గ్రామీణ సువార్త (గద్వాల్)

జనవరి 26 - దేవునితో ఒక దిన ఉపవాస ప్రార్ధన

మార్చి 20 - మట్టలాదివారం (PALM SUNDAY)

మార్చి 24 - మేడ గది సహవాసము

మార్చి 25 - శుభ శుక్రవారం (GOOD FRIDAY)

మార్చి 27 - ఈస్టర్ (EASTER)

ఏప్రిల్ 12-15 - యవనస్తుల ఆత్మీయ సదస్సు (అరకు వ్యాలి)

ఏప్రిల్ 15 - VBS టీచర్స్ సెమినార్

ఏప్రిల్ 25 – మే 04 – VBS వెకేషన్ బైబిల్ స్కూల్

మే 11-13 - గ్రామీణ సువార్త (జగ్గయ్యపేట పరిసర గ్రామాలు)

ఆగష్టు 25 - ఫ్యామిలి సెమినార్

సెప్టెంబర్ 2,3,4, - పరిశుద్ధ సువార్త సభలు

సెప్టెంబర్ 5 - కృతజ్ఞత కూడిక

అక్టోబర్ 11 - స్త్రీ రిట్రీట్

డిసెంబర్ 18 గ్రాండ్ క్రిస్మస్





**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును గాకా!

**బైబిల్ క్విజ్ 13**

## 2 కొరింథీయుల పత్రిక నుండి

1.కుడియెడమల ఏ ఆయుధములు, ఎవరు ఎందుకు కలిగియున్నారు?

2. పౌలు ఏ విషయములో, ఎవరిని బతిమాలుకొన్నాడు?

3. దేనివలన, ఏది మహిమలేనిదాయెను?

4. దేనితో దేనిని సంపూర్తిచేయాలి?

5. శ్రమవలన పరీక్షింపబడిన సంఘములు ఏవి?

6. పరిశుద్ధుల కొరకైన పరిచర్య ఎలా విస్తరించుచున్నది?

7. ఏది ప్రీతికరమవును?

8. దేవుడు ఎవరిని ప్రేమించును?

9. పౌలు కొరింథియులను ఏ విషయములో పరీక్షించుకొనమన్నాడు?

10. పౌలు ఏ విషయములో భయపడుచున్నాడు?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 12 సమాధానములు:** 1.70 సంవత్సరములు 2. దేవుని దృష్టికి నిర్దోషిగ ఉన్నాడు 3. 5 4. తమ దేహములు 5. షద్రకు మేషాకు అబేద్నెగోయులు 6. నపుంసకుల అధిపతి 7. మిఖాయేలు 8. బుద్ధిమంతులు 9. దేవుని మీద తనను తాను హెచ్చించుకొని, దేవుని ఆలయసంబంధమైన ఉపకరణములలో ద్రాక్ష రసం పోసుకొని త్రాగెను

**క్విజ్ 12 - సరియైన సమాధానములు వ్రాసినవారు:** 1. Elizabeth 2. Y. Mary Prasad 3. Esther 4. Madhavi 5. Jyothi Christopher 6. Lalitha 7. Martha 8.Rebecca Issac



**బైబిల్ క్విజ్ 6**

**సండేస్కూల్ క్విజ్ 15 సం||ల లోపు పిల్లలకు**

## ఆదికాండము 11 నుండి 25 అధ్యాయముల నుండి

1.కెతూరా ఎవరు?

2. బెతూయేలు కుమార్తె పేరు ఏమిటి?

3. అబ్రహామునకు పొదలలో ఏమి కనిపించింది?

4.యెహోవా తోటవలెను ఉన్న దేశము ఏది?

5. ఎవరిని గూర్చిన మొర గొప్పది?

6. బెల రాజు ఎవరు?

7. అబ్రహాము ఏ వయసులో ఉన్నప్పుడు ఇష్మాయేలు పుట్టాడు?

8. అబ్రహాము దక్షిణ దేశములోని ఏ ప్రాంతంలో కొన్నాళ్ళు నివసించాడు?

9. శారా బ్రతికిన సంవత్సరములు ఎన్ని?

10. రిబ్కా ఎవరిని ప్రేమించింది?

**సరియైన జవాబులు వ్రాసిన వారు 7306935455 ఈ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరు.**

**క్విజ్ 5 కి సమాధానములు వ్రాసినవారు:** 1. Venny 2. Samyuktha 3. Samuyeal 4. Sundeep

## బైబిల్ శిక్షణ కేంద్రం

ప్రభువునందు ప్రియమైన సీయోను సందేశం పాఠకులకు యేసు క్రీస్తు నామమున శుభములు!

మనము అనేక మాసములు నుండి ఎదురు చేస్తూ ప్రార్థిస్తున్న "సీయోను బైబిల్ శిక్షణ కేంద్రం" ప్రభు మహా కృపను బట్టి 2016 సం|| జనవరి 25వ తారీఖు ప్రారంభిచడం జరిగినది.

ప్రతి సోమ, మంగళ వారములలో సా||6:30ని||ల నుండి 8:00 గం||ల వరకు జరుగును. 50 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 37 నుండి 40 మంది క్రమముగా తరగతులకు హాజరవుచున్నారు. విద్యార్థులకు 5 సబ్జెక్ట్స్ బోధించబడుచున్నవి 1.బైబిల్ పఠన పద్ధతులు – వాఖ్యానము, 2.పాత నిబంధన అవలోకనము, 3.నూతన నిబంధన అవలోకనము, 4.బైబిల్ సందేశాలను ప్రసంగించుట, 5.బైబిల్ సిద్ధాంతాలు అవలోకనము మరియు ఇతర ఆత్మీయ బోధనలు. ఈ శిక్షణ కేంద్రంకి టీచర్స్ గా బ్రదర్ రెవ. Y. ఇశ్రాయేల్ గారు, రెవ. పీటర్ గారు, రెవ. ఎర్నెస్ట్ గారు, ప్రో. జాన్ పాల్ గారు, బ్రదర్ సునిల్ గారు మొదలగువారు. బోధిస్తున్నారు.